## ॥ ధనుర్మాసోత్సవమ్ ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

**॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 06.01.2022 ॥**

**॥ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ॥**

**॥ గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి బృందం, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ॥**

**01.** పల్లవి : చెందమ్మి రేకుల చెలువు గలిగిన కనుల ।
చెలగి మము వీక్షింప రాదా కృష్ణా ॥
॥ చెందమ్మి ॥

**02.** చరణం : రమణీయ దేశముల రాజిల్లు భూపతులు ।
రారె నీకును నోడి కృష్ణా ॥
॥ చెందమ్మి ॥

**03.** చరణం : అటులె మేమందరము హరి నిన్ను సేవింప ।
అరుదెంచినాముర కృష్ణా ॥
॥ చెందమ్మి ॥

**04.** చరణం : సూర్య చంద్రుల కాంతి సొబగు మీరెడి కనుల ।
చూచి కటాక్షించు కృష్ణా ॥
॥ చెందమ్మి ॥

**05.** చరణం : మమ్ము వీక్షింపగనె మా పాప సంచయము ।
మసియై నశించునో కృష్ణా ॥
॥ చెందమ్మి ॥

\- - -